పొడుపుకథ

ఆరోజు సికింద్రాబాదు స్టేషను మీటరు గేజి ప్లాట్ ఫారం ఒకటే కోలాహలంగా వుంది. అది వర్షాకాలం. బెంగుళూరుకువెళ్లే రైలుబండి రోదచేసుకుంటూ వచ్చి ప్లాట్ ఫారంపై నిలిచింది.

సీటుచిక్కుతుందో లేదో అన్నభయంతో ఆత్రుతగా బండిలోకి ఎగబడ్డారు జనం. ఒకవంక సీటుదొరక్క కొంతమంది ప్రయాణీకులు అవస్థపడుతుంటే మొదటబండిలో కక్కినవారు సామాన్లు పెట్టేచోట పరుపులు పరిచి చిద్విలాసంగా సీట్లో కూర్చొని ధూమపానం చేసేవారు. అదే అదనుకొని దమ్ములు కొట్టూ యింజను వద్దనుంచి చివరి క్యారేజి వరకు బండిలోని కన్యకామణుల అందచందాలను వీక్షించేందుకు అటుఇటు పచార్లు చేసే బంధుమిత్రాదులకు వీడ్కోలిచ్చేందుకై వచ్చిన యువకాగ్రేసర శిఖామణులు— "హౌ సింపిల్ అండ్ బ్యూటిఫుల్ షీ ఈజ్! ఈజ్ ఇట్ నాట్ మిస్టర్ వేదూ?!" అని మిత్రులతో సంభాషించుకొంటూ అప్పుడే కాలేజీలో అడుగుపెట్టి నవనాగరికతను పొగడటం నేర్చుకొంటున్న కాలేజీ కుర్రాళ్ళతో ప్లాట్ ఫారం మరీసందడిగావుంది.

ఓ లేటి నరసింహులుగుప్త

అంతలో గార్డ్ విజిలూది పచ్చజండా చూపించాడు. బండికదలి ప్లాట్ ఫారం వదలి కొంచెం దూరము వెళ్ళింది.

తత్సమయంలో మంటల నార్పేందుకై త్వరితంగావెళ్లే పైరింజనులా ఓ రుమాలాసామి గసబోసుకుంటూ చంకలోని తిత్తిని చేతిలోనికి తీసుకొని దోదుతీసుకుంటూవచ్చి కదుల్తున్న బండిలో ఎక్కాడు.

అది రైలుబండి చివరి రెండవక్యారేజి. అందులోనూ మిలటరీవాళ్ళ రిజర్వుడు క్యారేజి. క్యారేజికమ్మిని పట్టుకొని ఫుట్ బోర్డుపై నిలబడ్డాడు. బండెక్కగనే ఆ అసామీ మనస్సు కుదుటపడింది. ఏపనిమీద అంత అర్జంటుగా వెళ్తున్నాడో మరి? పెపంచలో కారుతున్న చెమటను తుడుచుకొంటున్నాడు.

అంతలో "కోన్ హై బాహర్" అని క్యారేజిలోంచి వచ్చిన మిలటరీ ఆఫీసర్ పిడుగులాటిగర్జనకు ఉలిక్కిపడ్డాడు కమ్మిని పట్టుకొన్న అసామి. ఇంకొంత గట్టిగా అరచివుంటే కమ్మి పట్టుతప్పి అట్టాలపై

పడుంజేవాడు. దైవకృపవల్ల అతనికి రైలు గండం తప్పిం దనుకోవచ్చు.

"స్టేషనుకువచ్చేందుకు కొంత ఆలస్యమయింది బాబూ! బండి కదలటంచూసి పరుగెత్తుకొచ్చి మీ క్యారేజిలో ఎక్కాను. ఐదునిముషాలకు కొంతజాగాయిస్తే "ఫలక్‌నుమా స్టేషనులో దిగిపోతాను" అని వినయముగా వేడుకొన్నాడు ఆ ఆసామి.

"తుమ్‌కేకు ధేర్ కరా! పహలేఅనాథా! హం క్యాకరేగా? జగే దూసరా డబ్బేమే ధూండ్ లేవ్!! జావ్!!! జానేతే పహో ఏ రిజర్వ్‌డ్ క్యారేజి హై" అన్నమాటలు క్యారేజిలో మూలకూర్చుని ఉక్కుపిండంలా వున్న మీసాలరాయుడు నోటిలోంచి వెలువడ్డాయి.

"ఇక చాలించరా! నీ నైజవ తెలీవి నీవూనూ అతనేమో అచ్చ తెలుగులో బ్రతిమాలుకొంటుంటే నీ పేమో పచ్చి పాకిస్తానీ వాలిలా మాట్లాడుతావేంరా! ఆంధ్రుడవై నందుకు సార్థకంచేసుకొన్నావు! పోయి వాకిలితీరా" అని చీవాట్లుపెట్టాడు ప్రక్కనున్న మిత్రుడు.

ఏమనుకొన్నాడో ఏమో వచ్చి వాకిలి తీసాడు మీసాలరాయుడు. గుమాలాసామి "రక్షించావు భగవంతుడా" అని మనసులో అనుకొని క్యారేజిలోనికి వెళ్ళాడు.

తనకు సపోర్టుచేసిన మిలటరీ ఆఫీసరుకు వందనంచేసాడు కృతజ్ఞతా సూచకంగా. క్యారేజి చుట్టు కలయచూసాడు. నల్గురు మాత్రమే వున్నారు. ఇరవైమంది కూర్చునే క్యారేజిలో నల్గురుమాత్రమే అందులో ప్రయాణంచేయటం అసూయకల్గింది అరుమాలాసామికి. కాని ఏంచేయగలడు. "రిజర్వుడ్! రిజర్వ్!! బోడిరిజర్వ్!!! వీడి తాతగారు సంపాదించిపెట్టినట్లు. ప్రజాస్వామ్యం తన దేశం ప్రజలకు బాగుగా వంటపట్టిందనుకొన్నాడు మనసులో. లోపలమాత్రం భయంగానేవుంది, అతనికి మిలటరీడ్రస్సులోవున్నవారిని చూసేసరికి. ఎక్కువ మాట్లాడితే తంతారేమోఅన్న భయంకూడ కల్గింది. ఎలాగో ప్రాణం బిగపట్టి ప్రయాణంచేస్తేసరి అని మనకుతనే సమాధాన పరచుకొన్నాడు.

"ఇలా కూర్చోండి! పరవాలేదు" అంటూ పక్కనున్న ఖాళీచోటు చూపించాడు శ్రద్ధాళ్లమనిషి. అప్పుడే ఆరిపోయిన టట్టను నలిగించుకొంటూ. ఆ వినయపూర్వక మనమాటలు విన్నతరువాత అరుమాలాసామికున్న కాస్త భయం తీరిపోయింది. మర్యాదిగా చేతిలోవున్న సంచిని తలుపు దగ్గరగావున్న సీటుపైపెట్టి అతను కూర్చొన్నాడు.

"నీ పేరేమి" అని తిరిగి ప్రశ్నించాడు పట్టు కౌలుస్తున్న వ్యక్తి.

"నారాయణా అంటారండి.

"ఈ వూరేనా! ఏ బస్తీలో వుంటున్నావు?"

"ఈ వూరే బాబూ. ఫలక్‌నుమాలో వుంటున్నా."

"ఇంకా ఎన్ని స్టేషన్లు దాటాలి?"

"ఇప్పుడు మనముంజేది సీతాఫల్‌మండి స్టేషను బాబూ. దీని తరువాత వరుసగా యూనివర్సిటీ బిల్డింగ్స్, జామై ఉస్మానియా, అడిగమేట్, కాచిగూడ, మలక్‌పేట, ధబీర్‌పుర, యాకుత్‌పుర, ఉప్పుగూడ" స్టేషన్ల తరువాత ఫలక్‌నుమా స్టేషను వస్తుందండి. అన్ని చిన్నవేలెండి. ఒక్క కాచిగూడాలోతప్ప తతిమా స్టేషన్లలో బండి నిలవదులెండి. అంతా ఐదునిముషాల ప్రయాణం." అలా చెప్పకపోతే ఎక్కువ స్టేషనున్నాయని దిగి పొమ్మంటారన్న భీతితో అదోరకంగా వారివంక చూస్తూ చెప్పాడు.

క్యారేజంతా నిశ్శబ్దంగావుంది. మాట్లాడదామంటే తన వాగెవరూ లేరు. మొదట హిందూస్తానీలో మాట్లాడినతరువాత అచ్చం తెలుగులో అంత స్పష్టంగా మాట్లాడుతుంటే ఏ ప్రాంతమువారైయుంటారో తెలుసుకోవాలన్న కుతూహలం కల్గింది, అరుమాలాసామికి. చిన్నగా పొడిదగ్గు దగ్గుతూ "తిమిప్లేమిటో తెలుసుకోవచ్చునా బాబూ. తెలంగాణాప్రాంతంవారా లేక రాయలసీమా లేక సర్కారువారా" అని స్టాటిస్టికల్ ఆఫీసరులా ప్రశ్న వేశాడు.

కాలిపోయిన చుట్ట తుంటను కిటికీలో గిరాటేసి "మా పేర్లు కావాలా! ఎందుకు? జ్యోతిష్యం చెప్పుతావా ఏమిటి? నీకు ఏ వయస్సు పేరు కావాలో చెప్పు?"

"నాకు తెలీకడుగుతా బాబూ. వయస్సు మారేకొద్ది పేర్లుకూడా మారుతాయంటారా! యిచ్చిత్రంగా వుందే" అని నోరు తెరిచాడు నారాయణ.

"జోనోయ్. ఈ కాలంలో తల్లి తండ్రి పెట్టిన పేరుతో యెవరు పిలుస్తున్నారో చెప్పు. అదీకాక ఆ ఇంట్లోనే పదిరకాలుగా పిలుస్తుంటారు. అంతెందుకు నాపేరు చిన్నప్పుడు—ంటే నా నామకరణంరోజు "మల్లికార్జున అనందదేవ్" అని పెట్టారు. మాఅమ్మ మాతుర్లు లేని కారణాన "మల్లి" అని ముద్దుగా పిలిచేది. మా నాన్నమా కడపటి రెండక్షరాలు జతకలిపి "దేవ్" అని పార్వతి దేవదాసును పోలేసినట్లుగా పిలిచేవాడు. ఈ రెండు పేర్లు ఏమి బాగులేదని, మా అమ్మకు నాన్నకు పోటీగా "అర్జునానంద్" అని పిలచేది మా కడుపుమ్మత్తమ్మ. ఇది బాల్యావస్థ. తరువాత స్కూల్లో చేరగానే, పేరు రాయించేప్పుడు యింటి దైవంపేరు పెట్టినే చక్కగా వుంటుందని యింట్లోవారంతా ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చి ఇంటిపేరు కూడ కలుపుతూ "చింతపులుసు హనుమాన్లు అని రాయించారు. ఆ పేరుతో పిలుస్తుంటే నాకేదో పెద్దలు ప్రాకినట్లుండేది. పేరు మార్పుకు దరఖాస్తు పెట్టుకొని సింపిల్‌గా 'సుదర్శనం' అని పేరు పెట్టుకొన్నాను. అదేమి ఖర్మమో ఆ పేరు మార్చినప్పటినుంచి ఒకటే జబ్బుపట్టుకొంది నాకు. ఆకస్మాత్తుగా కాలేజీ చదువైన వెంటనే మిలటరీలో ఉద్యోగం చిక్కింది. మా ఆఫీసర్లంతా ఎద్దదా మంచి పేరు పెట్టుకోరా అని సలహా యిచ్చారు.

నాకేమి పేరుతోచలేదు. కడకు నాబావ మరిది స్టైలిష్‌గా వుంటుందంటూ నాముందు పేరును నిలువునా ఖూనీచేసి పుటాకురములతో M. A. D. చింతపులుసు అని పెట్టాడు. అప్పటినుంచి నేను M.A.D. చింతపులుసు అని వ్యవహరింపబడుతున్నా. కాని కొన్నిసమయాల్లో మా మిత్రులు నన్ను మ్యాడ్ చింతపులుసు అనటంకూడకద్దు. కడకు పిచ్చోడన్న పేరు సార్థకంచేసారు నాకు. అంతనాఖర్మ! ఇప్పుడా గొడవవెంగుళులే" అని గతాన్ని తలచుకుంటూ [illegible] గారు విచారించారు.

"మా [illegible] గారు. ఇంతకూ మిగతావారిపేర్లు చెప్పారుకాదు" అని తలపాగ సర్దుకొన్నాడు.

"అతను క్యాప్టన్ కృష్ణమూర్తి. తలుపు వద్దనిలబడి వున్నాడే అతనిపేరు హరనాథ్. అతనిపేరుక్యాప్టన్ సత్యం"అంటూ లెఫ్టుపై పడుకొన్న మనిషిని చూపించాడు.

"సత్యం" అన్న మాటలు వినబడగానే లేచి కూర్చొని ఏమిటోయ్ సత్యమంటున్నారు. ఏదయినా లాటరీ తగిలిందా మన పేరుతో."

"ఆ...ఆ...తగుల్తుంది...ఓ పదివేల రూపాయలకు ఇన్సూరెన్సు చేసావంటే పాతిక సంవత్సరాల తరువాత నీ కూతురు దమయంతి పెండ్లికి వడ్డీతో సహా తీసుకోవచ్చు. ఎలా వుంది మన సలహా" అని చెప్పి చిరునగవు నవ్వాడు.

"పోరా! నీదంతా పెళాకోళం ఎప్పుడూ! అని సివిల్ డ్రస్సులో వున్న నారాయణను చూసి ఎవ్రా ఈ మనిషన్నట్లుగా కృష్ణమూర్తి వంక చూసాడు.

(45-వ పేజీచూడండి)

> భాగ్య : ఏమంటోయ్! కాఫీ మాకేస్తే ఏవైనా పుణ్యక్షేత్రాలను చూడవచ్చుగదండి!
>
> భర్త : భోజనమే మాకేస్తే వైకుంఠమే చూడవచ్చుగా!
>
> రచన : కె. వి. రావు

పొడుపు కథ

21-వ పేజీ తరువాయి)

"ఎవరో పాపం ఇతను వచ్చేవేళకు బండి కదిలిపోతుంటే మనక్యారేజిలో ఎక్కాడు. ఫుల్‌కు మాస్టేషన్‌లో దిగిపోతాడంట" అని కృష్ణమూర్తి చెప్పాడు.

"నెవర్ మైండ్! అది సరే కాని వాట్‌టు డూనా? నాకేమి నిద్రరావటంలేదురా" అని విసుగ్గా తలపట్టుకొన్నాడు.

"బెర్తుపైన పడుకొని ఒక స్లీపింగు టాబ్లెట్ ప్రమింగి అనార్కతని తలచుకో. కమ్మటి కలలొస్తాయి. చక్కగా నిద్రపడు తుంది" అని మానసికరోగాలకు మందిచ్చే డాక్టరులా సలహా చెప్పాడు అంతవరకు మాట్లాడక కూర్చున్న హరనాథ్.

"వూరికే నన్ను విసిగించక ఏదైనా కబుర్లు చెప్పండిరా బాబూ మీకు పుణ్యముంటుంది" దీనంగా ముఖం పెట్టాడు సత్యం.

"ఏమిట్రా ఎప్పుడు వెధవకబుర్లు నీవూను. అంతగా యిష్టమైతే కేపటిదాకా మనసు కుదుటపెట్టుకో థిల్లీ వెళ్ళగనే పెళ్ళాం ప్రక్కన కూర్చొని తనివిదీరా కబుర్లు చెప్పు కుందువుకాని" అని కృష్ణమూర్తి ఎగతాళి చేసాడు. తనేమో సెంట్ పర్సెంట్ బ్రహ్మచారైనట్లు.

"చెప్పొచ్చారులేరా బ్రదర్. వాదులాట ఎందుకుగాని ఏదైనా తమాషా కథో, పొడుపు కథో కనీసము సినిమా కథో సెకండ్ హేండ్ రైనా సరే చెప్పండ్రా. మనసుకు కులా సాగా వుంటుంది" అని తాతయ్యను కథ చెప్పమని బ్రతిమలాడే కుర్రాడిలా మొఖం పెట్టాడు సత్యం.

ఔనన్నట్లు తలవూపాడు హరనాథ్.

సంతోషంతో బర్తుపైనుంచి క్రిందికి దుమికేశాడు సత్యం. కృష్ణమూర్తి ఆశ్చర్యానికి అదిరిపడి సత్యం కాళ్లు తడిమి చూచాడు ఫస్టు ఎయిడ్ బాక్స్ అవసరమేమో అని.

కృష్ణమూర్తి నెత్తిపైన చేతితో మొట్టుతూ "రే పొడుపు కథలంటే నాకు యిష్టమేరా! అందులోనూ ఈ తెలంగాణా ప్రాంతం వారున్నారు చూశారూ, బలేగా కథలేస్తారటలే"— అని కొన్ని పొడుపు కథలు వేయమన్నట్లు నారాయణవంక చూశాడు చింతపులుసుగారు.

"ఆ ఏదో పూర్వం మా పెద్దోల్లు మీరన్నట్లు కథలువేయడంలో మంచిదిట్టలే కాని ఈ కాలంలో వాటిని తలచే వాడెవ డండి? అంతెందుకు మా వంశంవారు దీంట్లో మంచి దిట్టలని ప్రతీతి. కాని నాకు ఒక్కటి మాడి తెలీదంటే నమ్మండి.

"ఎందుకు కోస్తావోయ్. పులిపిల్లలకు మాంసం తినడం తెలీదంటే నమ్ముతారా ఎవ రైనా! వూరికే ఏంచెప్పొద్దులే నీకిష్టమైతే పందెం కూడ కట్టుకుందాము"

"ఆ డబ్బును గురించి కాదండి"

"ఐతే ఇంకేం. నీవేసిన కథను మేము విప్పినట్లయితే మాకొక్కొక్కరికి నీవురూపాయియివ్వాలి. మేము ఓడిపోతే ఒక్కొక్కరు బదురూపాయి లిచ్చుకొంటాం. సరేనా" అనన్నాడు.

"మాకు కూడా యిష్టమే అని తతిమ్మా ముగ్గురు క్యాప్టన్‌లు సత్యం ప్రతిపాదించిన చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

"సరే మీ యిష్టం. పెద్దలు మీరు..." అయిష్టంగా వున్నట్లే జవాబిచ్చాడు నారాయణ.

"ఇప్పుడే 'డభిర్ పురా' స్టేషను వచ్చే సింది. ఇక రెండు స్టేషన్లే దాటాల్సింది. త్వరగానే చెప్పవోయ్" అన్నాడు హరనాథ్ లేకపోతే ఏదో కొంపమునిగి పోయేట్లు.

"ఏదో మీరు బ్రతిమాలుతుంటే చెప్తున్నా. నాకు ఒక్కటి మాత్రమే తెలుసు నండి."

"త్వరగా చెప్పవోయ్. ఆలస్యం చేయకు" అని గుడ్లురిమి చూసాడు హరనాథ్ మిలటరీ ఆఫీసరు స్వరూపంలో.

"సరేబాబూ' అంటూ చేతులు కట్టుకొని 23 అంగుళాలు పొడవు, 15 అంగుళముల వెడల్పుగలది. ఆకాశంలో విహరిస్తుంది. కాని పక్షికాదు. సముద్రంలో ఈదుతుంది. కాని చేప కాదు. మనుష్యులను జంతువులను భక్షిస్తుంది. కాని సింహము కాదు. 2 అడుగుల తొండముంటుంది. ఏనుగుకాదు. ఏమిటో చెప్పుకోండి?" దీని భావమేమి తిరుమలేశ అన్నట్లు అందరివంక చూసి దర్జాగా జేబులోంచి ఛార్మినార్ సిగరెట్టుతీసి ముట్టించి గుప్పుగుప్పుమని పొగ వదిలాడు.

క్యాప్టను లందరు బుర్రలు గోక్కుంటున్నారు. హరనాథ్ వద్దనున్న సిగరెట్లన్ని అయిపోయాయి ఆలోచించటం పూర్తిగాక మునుపే. సత్యం అర్థంకాక అయోమయంగా చూస్తున్నాడు. పందానికి ఎందుకు ఒప్పుకున్నానా అని.

నీడబ్బులు తొరమయ్యేదికాక మాడబ్బులు కూడ తొరం చేసేట్లుగావుందే త్వరగాచెప్పి ఏడు. లేకపోతే నిన్ను చట్నీ చేసేస్తానన్నట్లు చూసాడు కృష్ణమూర్తి చింతపులుసుగారిని.

ఈ పొడుపుకథకు మూలకారణంబైన సత్యం ముక్కుమూసుకొని జపం చేస్తున్నాడు. మెదడులో 'అంబే' మైనా ప్రవేశించి కథను విప్పే మార్గం చెప్తుందేమోనని. ఏమి మాట్లాడినా అందరూ కలసి చిత్తు చేసేట్లున్నారు వారి ముఖాలు పరిశీలిస్తే.

ఒకరి ముఖం ఒకరు చూసుకొంటున్నారు. కథ విప్పటం తెలీక తేలముఖం పెట్టారు అందరు. ఇరవై రూపాయలుతమకి కావని నిర్ధారణ చేసుకున్నారు. ఉప్పుగూడ స్టేషనువచ్చింది. బండి కదిలింది. గుండెల్లో రైలు పరిగెత్తినట్లయింది.

"హరనాథ్ కొంత ధైర్యం తెచ్చుకొని కనీసం నారాయణకుకూడ తెలుసునో తెలీదో. అతనికికూడ తెలియని పక్షంలో మనడబ్బులు మనకు దక్కుతవి అననుకొని "నువ్వు చెప్పవోయ్" అన్నాడు.

"అయితే బాబూ మీరు చెప్పలేనట్లేనా. అయితే నా పందెం ఇప్పిస్తారా. స్టేషనుకూడ సమీపిస్తోంది" అన్నాడు నారాయణ.

"సరే అని అందరుకలిసి ఇరవై రూపాయలిచ్చారు. ఇక చెప్పవోయ్ అని అరచారు అందరూ ఏకకంఠంతో.

"నాకూ కొంత వ్యవధి ఇవ్వండిబాబూ. నేనూ ఆలోచించుకోవాలిగా" అనేసి రూపాయలు ప్రక్కజేబులో పేసుకొని ఆలోచిస్తున్నాడు. అంతలో బండి ఫుల్‌కు మాస్టేషన్‌లో వచ్చినిలచింది. స్టేషను వచ్చేసిందని గబగబా సంచితీసుకొని ఒండిదిగేసాడు. "కథవిప్పి మరీ వెళ్ళవోయ్ పందం పైకం యిచ్చేసాముగా" అన్నారు అందరూ క్రోధంగా "కోప్పడకండిబాబూ! నిజానికి కథ నాకుకూడా తెలీదు." అంతలో గార్డు విజిలు వూదాడు. "నేనుకూడ పందం ఓడాను. ఇదో నావంతు అని నాలుగు రూపాయలు క్యారేజీలోకి విసిరివేసాడు. బండి కదలిపోయింది. క్యాప్టను లందరు నోరు తెరచి వడివడిగా నడచిపోతున్న నారాయణవంక చూస్తూ శిలా ప్రతిమల్లా అయిపోయారు. ★

డాక్టరు: ఈ రోగికి హైబెంపరేచర్ కనుక త్రాగడానికి వేడినీళ్ళే ఇవ్వాలిసుమా!

కాంపౌండరు: చన్నీళ్లిచ్చినా హైబెంపరేచర్ కనుక అని వేడెక్కుతాయి కదండీ.

తులసి భాస్కరరావు, కాకినాడ.